నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
30 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# ఆపరేషన్ కోవర్ట్..!!

- ప్రధాన పార్టీలలో కొన సాగుతోన్న అంతర్యుద్ధం
- కోవర్టు ముద్ర వేయడానికి సీక్రెట్ కమిటీలు
- పార్టీ బేస్‌గా పనిచేసే వారిని దూరం పెడుతున్న వైనం
- పబ్బం గడుకునే కోటరీ మాటకే విలువ ఎక్కువ
- పనితీరుపై నియోజకవర్గాలలో ఎప్పటికప్పుడు సర్వేలు
- ప్రధాన పార్టీ నేతలలో నెలకొంటోన్న సీటు గుబులు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఎన్నికలు సమీపిస్తున్న కొలది ప్రధాన పార్టీ నాయకులలో కొత్త ఆలోచనలు, వ్యూహాలు గుర్తుకు వస్తాయి.సీటు దక్కించుకోవాలన్న భవనలో స్వపార్టీ నేతపైనే 'కోవర్టు' ముద్రలు వేసి పార్టీకి దూరం చేయాలన్న వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తున్నారు.ముఖ్యంగా ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలలో జాడ్యం ఎక్కువగా కనిపిస్తోంది.జిల్లా వ్యాప్తంగా జరుగతోన్న సీట్ల పోలరైజేషన్‌తో ప్రధాన పార్టీల నేతలలో వణుకు పుడుతోంది.ఎన్నికలు దగ్గర పడుతోన్న కొలది సీట్ల విషయంలో ప్రధాన పార్టీలు దృష్టి కేంద్రీకరిస్తాయి.ఈ నేపథ్యంలో తమకు అడ్డు తొలగించు కోవాలన్న భావనలో పార్టీల నేతలు మరో కోవర్టు ఆపరేషన్ కు శ్రీకారం చుడుతున్నారు. ఇదిఇలావుండగా, ఏ విధంగానైనా విజయం సాధించవచ్చున్న భావనతో ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచిస్తూ ముందుకు సాగే ప్రధాన పార్టీల నేతలు తనపై అసంతీప్తి గా ఉన్న నేతలపై 'కోవర్టు 'ముద్ర వేస్తున్నారన్న ప్రచారం జోరుగా మిగతా 3వ పేజీలో



## దాచేపల్లిలో రూ.5 లక్షలు విలువచేసే
# నల్ల బెల్లం స్పటిక స్వాధీనం

**దాచేపల్లి, మేజర్ న్యూస్:**

నాటు సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం, స్పటిక ను బుధవారం దాచేపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురజాల డిఎస్పి పల్లంరాజు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దాచేపల్లి పెనుగొండ మల్లికార్జునరావు నల్ల బెల్లం ,స్పటిక ను గత కొన్నేళ్లుగా విక్రయిస్తున్నాడు. ఈ నేపథ్యంలో దాచేపల్లి బీఈడీ కాలేజీ సమీపంలో శ్రీనివాసరావు గోడౌన్ లో నల్ల బెల్లం స్పటిక ఉన్నట్లు దాచేపల్లి సురేంద్రబాబుకు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే ఎస్సై సంధ్యారాణి సిబ్బందితో కలిసి గోడౌన్ ను తనీకి చేశారు. అక్కడ సుమారు 150 బ్యాగులు నల్ల బెల్లం 114 స్పటిక బ్యాగులు ఉన్నట్లు గుర్తించినట్లు డిఎస్పి పలమరాజు తెలియజేశారు. దొరికిన సరుకు విలువ సుమారు రూ. 5 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన వెల్లడించారు. పెనుగొండ మల్లికార్జున రావు పై 2019లో దాచేపల్లి కేసు నమోదు కాగా,2023 ఎస్ ఈ బి అధికారులు కేసు నమోదు చేసినట్లు డిఎస్పి వెల్లడించారు. సమావేశంలో సిఐ సురేంద్రబాబు తో పాటు ఎస్ఐ సంధ్యారాణి ఉన్నారు.



# అనుమతి లేని లే అవుట్లను తొలగిస్తాం

**కమిషనర్ కీర్తి చేకూరి హెచ్చరిక**
**అనుమతి ఉన్న వెంచర్లనే కొనుగోలు చేయాలి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో నగరపాలక సంస్థ నుండి అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేసే వెంచర్లు లేదా లే అవుట్స్ ని తొలగిస్తామని, ప్రజలు కూడా అనుమతి పొందిన వెంచర్లలోనే స్థలాలు కొనుగోలు చేయడం ద్వారా భవిష్యత్ లో సమస్యలు రాకుండా ఉంటాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం నగర పరిధిలోని ఏటుకూరు, లాల్ పురం డొంక రోడ్, నల్లపాడు ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్రైవేట్ వెంచర్ల హద్దు రాళ్ళు, మార్కింగ్, రోడ్లను డిసిపి కోటయ్య ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళికాధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ మిగతా 3వ పేజీలో

**అసెంబ్లీ ఎన్నికల వేడి సమీపిస్తున్న కొద్ది గుంటూరు జిల్లాలో రాజకీయం గరం గరం గా మారింది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. వైకాపా అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019. మాదిరిగా ఈసారి కూడా జిల్లాలో క్లీన్ స్వీప్ చేయాలని భావిస్తున్నారు. అన్ని స్థానాలను తిరిగి కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో రిజర్వ్ నియోజకవర్గాలుగా ఉన్న ప్రత్తిపాడు, తాడికొండ పై ఆయన ఫోకస్ పెట్టినట్టు తెలుస్తుంది. ఇప్పటివరకు ప్రతిపాడు నుంచి ప్రాతినిధ్యం వహించి హెూం మంత్రిగా పనిచేసిన మేకతోటి సుచరిత పత్తిపాడు నుంచి ఈసారి పోటీ చేయడానికి విముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అక్కడి నుంచి ఆమె పోటీ చేయని పక్షంలో ఎవరిని బరిలో నిలపాలి అనే అంశమై సీఎం జగన్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. సుచరితను తాడికొండ పంపాలా? లేదా పత్తిపాడు లోనే కొనసాగించాలా? అనే అంశమై ఇప్పటికే ఆయన సమగ్ర సమాచారం తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా తెదేపా మాత్రం ప్రత్తిపాడు నుంచి మాజీ ఐఏఎస్ అధికారి రామాంజనేయులు ను ఎన్నికల బరిలోకి దింపాలని నిర్ణయించి ఈ మేరకు ఆయనను పత్తిపాడు లో తిరగాలని చెప్పినట్లు తెలుస్తోంది. వైకాపా నుంచి పోటీ చేసేందుకు మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా సుచరిత ఆశిస్తున్న తాడికొండలో వైకాపా తరపున పోటీ చేసేందుకు కత్తెర సురేష్ కుమార్ ప్రయత్నిస్తున్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కూడా తాడికొండపై గంపెడు ఆశ పెట్టుకున్నారు.... దీనిని బట్టి చూస్తే సీఎం జగన్ దృష్టిలో పత్తిపాడు సీటు ఎవరికి కేటాయిస్తారో వేచి చూడాల్సిందే.**



## ఆ రెండు నియోజకవర్గాలో
# రాజకీయం గరం.. గరం..

- తాడికొండ వైపు చూస్తున్న సుచరిత
- కత్తెర, డొక్కా ప్రయత్నాలు
- వైకాపా నేతల టచ్‌లో మాజీ మంత్రి రావెల.!
- రిజర్వు నియోజకవర్గాలపై సీఎం జగన్ ఫోకస్
- సర్వేలపై సర్వే చేపిస్తున్న వైకాపా
- సీఎం దృష్టిలో పత్తిపాడులో ఎవరు?

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లాలో ఎన్నికల సమీకరణాలు మారుతున్నాయి. ప్రధాన పార్టీలైన వైకాపా, తెలుగుదేశం, జనసేన పోటీ చేసే స్థానాల పైన కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. టీడీపీ,జనసేన పొత్తుతో ఆ రెండు పార్టీల్లో అభ్యర్థుల ఖరారు పైన ఉత్కంఠ కొనసాగుతోంది. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కేసులో అరెస్ట్. బెయిల్ పై బయటకు వచ్చాక. ప్రస్తుతం లెక్కలు మారిపోతున్నాయి. గుంటూరు జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల్లో రెండు స్థానాల కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గట్టిగా పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది. తెదేపా అధినేత నుంచి సుముఖత వ్యక్తం ఏ ఏ స్థానాలు కేటాయించాలనే. అంశంపై తర్జనభర్జన కొనసాగుతోంది. ఇదే మిగతా 3వ పేజీలో

## దళిత శంఖారావానికి తరలి వెళ్లిన నాయకులు..!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: గుంటూరు పట్టణం లో జరిగే దళిత శంఖారావం సభకు తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకులు బుధవారం తరలి వెళ్లారు. “దళితుల పంతం- వైసీపీ అంతం” దళితులపై దమనకాండ కు నిరసనగా దళిత శంఖారావం జరుగుతుందని నియోజకవర్గ నాయకులు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొక్క సంగీతరావు మీడియాకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకాళ్ళ ప్రభుదాస్, బండారు నాగరాజు, శనగపుల వెంకయ్య, కురం ఆదాము, కనుమూరి దానియేలు, శనగపుల నరసింహారావు, చిలక చంటి, కమలాకర్, కోట జోసెఫ్, వాసా వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ గురవయ్య, కొదముల కోటేశ్వర రావు, కంభంపాటి రమేష్, గుజ్జర్లపూడి అశోక్, బొలమాల ప్రభుదాసు, నాగెళ్ల రామారావు పాల్గొన్నారు.

## 15 వ రోజుకు చేరిన పెన్షనర్ల ఆందోళన...!




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఆందోళన బుధవారం నాటికి 15 రోజులకు చేరుకుంది. పెన్షనర్ల భవనంలోని గదుల్లో ప్రైవేట్ వ్యక్తులను ఖాళీ చేయించాలని వీరు నిరసన చేస్తున్నారు. తమకు చెందిన గదులను ఖాళీ చేయించడంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఎందుకు అలసత్వం ఇస్తున్నారు తమకు అర్థం కావడం లేదని పెన్షనర్లు ఆవేదన చెందుతున్నారు. ఈనెల 15వ తేదీ నుండి తాము నిర్వహిస్తున్న నిరసన దీక్షకు అన్ని రాజకీయ, ప్రజాసంఘాల కు చెందిన వారు తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నారని, వారందరికీ పేరు, పేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటికైనా మా పరిస్థితిని అర్థం చేసుకొని అధికారులు స్పందించి, పరిష్కారం చూపాలని వారు కోరుకుంటున్నారు.

## అభివృద్ధికి నోచుకోని అంబేద్కర్ కాలనీ



రెంటచింతల,మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన రెంటచింతల లోని రెంటచింతల గ్రామ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ అభివృద్ధి కి నోచుకోవడం లేదు దానికి కారణం ఇక్కడ ఎక్కువగా దళితులు మాదిగలు నివసిస్తున్నారు ,ఏళ్ళు గడుస్తున్నా సరైన రోడ్లు లేవు, మురికి కాలువలను శుభ్రం చేయరు, విధి లైట్లు వెలగవు,పంచాయితీ కార్యాలయంలో ప్రజలు పిర్యాదు చేసిన పట్టించుకోరూ, పాలకులకు దళితులు ను ఓటు బ్యాంకుగా చూస్తారు మళ్ళీ ఎన్నికలప్పుడు వచ్చి మీకు రోడ్లు వేస్తాం అభివృద్ధి చేస్తాము అని చెప్పి ఓట్లు వేయుంచు కొని వెళతారు మరల తిరిగి ఎన్నికలప్పుడు మేము వాళ్లకి గుర్తుకొస్తాము కనీసం అధికారులులైనా బాధ్యతగా స్పందిస్తారు అనుకుంటే అది ఉండదు దళితుల సమస్యలపై అధికారులు స్పందించని పక్షాన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి , ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని పల్నాడు జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ తెలియజేసారు.

# ప్రమాదాలు దాని నివారణ చర్యలపై శిక్షణ కార్యక్రమం



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: స్థానిక విజయపురిసౌత్ లోని ఏపీఆర్జేసీ నాగార్జునసాగర్ కళాశాలలో, రెండు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత అలాగే 2022 సంవత్సరంలో సోషల్ వర్కర్ విభాగంలో వైయస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు పొందిన డా.సునీత కృష్ణన్, ఏపీఆర్జేసీ ప్రిన్సిపల్ ఎన్. సరోజినీ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ కె.బాలరామకృష్ణ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది. ప్రతి ఒక్కరు దీని పైన అవగాహనా కలిగి ఉండాలని ముఖ్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్స్ చంద్రయ్య,సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు అలాగే లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగింది. సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా ను అరికట్టడం లో అందరు భాగస్వామ్యం కావాలి అని మరియు ప్రతి స్కూల్స్, కాలేజీ ల్లో ప్రతి గ్రామ లలో స్టూడెంట్ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు. నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు, అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయినా సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు. ఈ లైంగిక వ్యాపారానికి పేద, మధ్య తరగతి, మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశ తో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహలకు అమ్ముతున్నారు, అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు . ఈ శిక్షణలో విద్యార్థులకు లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ ,శ్రావ్యశృతి ,శివ, అనిల్ కాలేజ్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

## అంతరించి పోతున్న చేనేత రంగాన్ని కాపాడుకోవాలి: చిల్లపల్లి సత్యం



పెదకూరపాడు,మేజర్‌న్యూస్: భారతదేశంలో గొప్ప కళ చేనేత అని అలాంటి అంతరించి పోతున్న అరుదైన కళ చేనేత ను కాపాడుకోవాలి అంటే ఐక్యంగా ఉద్యమించాలని జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిల్లపల్లి అన్నారు. చేనేత రంగం పురోగతిని పొందాలి అంటే కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్న జౌళీ శాఖ నుండి చేనేత ను ప్రత్యేక శాఖగా ఎర్పాటు చేయాలని బడ్జెట్ లో 25 వేలకోట్లు చేనేతకు కేటాయించాలి అని, అలాగే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం చేనేతకు సంభందించిన 11రకాల రిజర్వేషన్స్ అమలు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆంక్షలు లేకుండా చేనేత రంగం లో ఉన్న చేనేత కార్మికులు చేనేత ఉప వృత్తుల వారికి కూడా నేతన్న నేస్తం పథకం అమలు చేయాలని. ప్రతీ జిల్లా వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు సంఘాలు చేనేత రంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి అని అన్నారు.

## బాల బాలికలు ఉన్నతమైన స్థితికి ఎదగాలి: ప్రధానోపాధ్యాయులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: బాల బాలికలు వారికి ఉన్నటువంటి హక్కులు అవకాశాలను అర్థం చేసుకొని ఉన్నతమైన స్థితికి ఎదగటానికి మంచి బాటలు వేసుకోవాలని సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసరావు విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కల్పించి విద్యార్థిని విద్యార్థులకు ఆటలుపోటీలు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లాకు పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విజేతలకు డి బి ఆర్ సి సంస్థ సర్టిఫికెట్స్ బహుకరించడం జరిగిందని దళిత బహుజన రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప చెప్పారు. కార్యక్రమంలో స్కూలు టీచర్స్, విద్యార్థిని -విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో లోని 152 వ బూత్ లోని బీసీ కాలనీ లో బాబు షూరిటీ భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమాన్ని డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ మరియు క్లస్టర్ ఇంచార్జి వడ్లమూడి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం లో భాగంగా టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఆన్లైన్ నమోదు చేసి సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ అనుసరించుతున్న అరాచక పాలన గూర్చి వివరించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర శాలివాహన సంస్థ కార్యదర్శి మోదుగుల చంద్రశేఖర్, గ్రామ మాజీ పార్టీ అధ్యక్షులు మక్కెన శ్రీనివాసరావు, బండారుపల్లి సిద్దయ్య షేక్ మీరావాలి పాల్గొన్నారు. ఇదే గ్రామంలోని 151 వ బూత్ లో యూనిట్ ఇంచార్జి మక్కెన సాగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి నాగమల్లేశ్వరరావు పెదకూరపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు వెల్లాలచెర్వు సురేష్ బూత్ కన్వీనర్ ఆనంద్ కోటేశ్వరరావు లు పాల్గొన్నారు మరియు 153 వ బూత్ లో బూత్ కన్వీనర్ చావల వినయ్ కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## డిసెంబర్ 3వ తేదీ, ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి బస్ స్టేషన్ నుండి డిసెంబర్ 3వ తేదీ, ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రత్యేక బస్సు( ఎక్స్-ప్రెస్) ను పంచారామాల క్షేత్రాల దర్శనం కోసం ఏర్పాటు చేసామని సత్తెనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ జి .ఎస్.వి .వి .కుమార్ బుధవారం తెలిపారు. పంచరామాలైన ద్రాక్షారామం, భీమవరం, సామర్లకోట, పాలకొల్లు, అమరావతి క్షేత్రాలకు ఈ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కావున సత్తెనపల్లి, పరిసర ప్రాంతాల భక్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోగలరని డిపోమేనేజర్ కుమార్ కోరారు. చార్జి కేవలం రాను పోను రూ.940/- మాత్రమేనని, ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని కోరారు.సెల్ :-9959225429, 7352897359, 7382895691.

## అయ్యప్ప స్వామి వారి పడిపూజ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెన పల్లి పట్టణంలో “శ్రీ అయ్యప్ప స్వామి వారి పడిపూజ” కార్యక్రమం లో మాజీ మంత్రి ర్యులు, తెలుగు దేశం పార్టీ సత్తెనపల్లి నియో జకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకటేష్ యాదవ్, ఎల్లినేడీ రామ స్వామి, డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల మేనమామ అని చెప్పిన జగన్ రెడ్డికి దళితులే బుద్ధి చెప్పాలి: రాజు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: దళితులపై ధమనకాండ కు నిరసనగా లిదళిత శంఖారావంలి సభ లో ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో జరిగిన సభలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు %మీ% రాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికల ముందు నా ఎస్సీలు అని మాయమాటలు చెప్పి ఎస్సీలకు నేనే పెద్ద మేనమామనని చెప్పి ఎస్సీ నిధులు మొత్తం దుర్వినియోగం చేసి, ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలను రద్దు చేసిన జగన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో దళితులే బుద్ధి చెప్పాలని రాజు ధ్వజమెత్తారు, ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం జిల్లాఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రేపుడి తామస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుదేటి యెహోషువ కార్యనిర్వక కార్యదర్శి ఏసు పోగు నాగయ్య శిఖ నాగయ్య కార్యదర్శి కొమ్మవరపు దెబ్బయ్య చిలక లక్ష్మయ్య పాతూరి దానియేలు చిర్ర జకరయ్య మేకల హనుమయ్య యాంపొంగు ఆదాం యేసు పోగు అబ్రహం నీలగిరి లూర్దు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్‌లో కోవర్టు..!!

(మొదటి పేజీ తరువాయి)

సాగుతోంది. గతంలో ప్రత్యర్ధులపైనే వేసే నేతలు ఇప్పుడు సొంత పార్టీ నేతలపై కూడా కోవర్టు నిర్వహిస్తున్నారు.నేటి రాజకీయ వ్యవస్థలో స్వంత వారినే నమ్మలేని పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈక్రమంలో తనపై అసంతృప్తులు వెళ్ళగక్కే నేతపై కోవర్టు ముద్ర వేయడమేకాకుండా వారిని పార్టీ నుంచి వెళ్ళగొట్టే వరకు నిద్రపోవడం లేదన్న వాదన విన్పిస్తుంది. 2024 ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపధ్యంలో ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటున్న నాయకులు గ్రామ స్థాయి నుంచే అన్నీ అంశాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇది ప్రధాన పార్టీలలో తరుచుగా జరిగే వ్యవహారం అయినప్పటికీ రానున్న రోజులలో పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరించే సందర్భంలో తమ కేడర్‌ను కొనుగోలు చేస్తారేమోనన్న భావనతో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**వ్యూహాత్మకంగా 'కోవర్టు' ముద్ర:**

రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్న పల్నాడు జిల్లాలో ప్రత్యర్ధి పార్టీల వారిని ఎదుర్కొంటూనే తమకు ఉనికికి ఆటంకం కలిగించే స్వపక్ష నేతలపై కూడా రాజకీయం చేయడంలో వ్యూహాత్మకంగా పావులు కదిపే నేతలు జిల్లాలో అధికంగానే ఉన్నారు. ముఖ్యంగా ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి ,కాంగ్రెస్ లాంటి పార్టీలలో ఈ జాడ్యం ఎక్కువగా కన్పిస్తోంది. గ్రామ స్థాయి నేత దగ్గర నుంచి అసెంబ్లీ కి పోటీ చేసే నేతల వరకు ఆధిపత్య రాజకీయాలు నడుస్తూనే ఉంటారు.కాగా, 2024 ఎన్నిలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో అసెంబ్లీ సీట్లను ఆశించే వారు ఎక్కువగా ఉన్నారు. ఈ తరుణంలో తనకు ప్రత్యర్ధితోనే ఇబ్బందులు అనుకుంటే, స్వపార్టీ నుంచే పోటీ అధికమవుతోన్న నేపధ్యంలో జిల్లా వ్యాప్తంగా నేతలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు పార్టీ కోసం ముందుకు వస్తే ,మరి కొందరు కావాలనే పార్టీలో ఇబ్బందులు సృష్టించి ప్రత్యర్ధి పార్టీలకు మేలు చేస్తున్నారన్న భావన కూడా పార్టీ నేతలలో వ్యక్తమవుతోంది. ఈ తరుణంలో ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో తెలియక ఆయా పార్టీల నేతలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో వచ్చి అంతో ఇంతో ఖర్చు చేస్తూ నియోజకవర్గంలో హడావుడి చూస్తూ టిక్కెట్ నాదే నంటూ నమ్మబలికి ఎన్నికల తర్వాత పత్తాలేకుండా పోతున్నారు. ఇలాంటి వారి విషయంలో అధిష్టానం కూడా అప్రమత్తంగా ఉండాలన్న భావనను మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు గతంలో అనేక సందర్భాలు వ్యాఖ్యానించిన విషయం విధితమే. అంతేకాకుండా కొందరు కావాలనే మూటలు గట్టుని వస్తున్నారన్న భావన కూడా ఉంది. జిల్లా వ్యాప్తంగా ఈ జాడ్యం ప్రధాన పార్టీలలో అధికంగా కన్పిస్పుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న నేపథ్యంలో పల్నాడు జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలను ఉన్నాయి. ఈతరుణంలో కొన్ని స్వయం కృపరాదం కారణంగా ఓడిపోతే కొన్ని కోవర్టుల కారణంగా ఓడిపోతామన్న భావనలో కూడా కొందరు నేతలు ఉన్నారు. అలాంటి వారిని పార్టీకి దూరంగా ఉంచాలంటే కోవర్టు ముద్ర వేయక తప్పదన్న వాదన కూడా విన్పిస్తుంది.

**పబ్బం గడుపుకునే నేతలతోనే అసలు సమస్య:**

పార్టీలలో తమ పబ్బం గడుపుకుని పార్టీకీ చేటు తెచ్చే నాకులతోనే అసలు సమస్యలు ఉత్పన్నమవుతన్నాయన్న భావనలో పార్టీ కేడర్ ఉంది. వారికే అధిక ప్రాధాన్యత నిస్తున్న క్రమంలో పార్టీలో లాయల్‌గా పనిచేసే వారు దూరమవుతున్నారు. మొదటి నుంచి పార్టీనే నమ్ముకుని ఉన్న వారు ప్రస్తుతం నాయకులకు దూరంగా ఉంటున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అందరీని కలుపుకుపోతేనే విజయం సాధించవచ్చున్న విషయాన్ని అధినేతలు గ్రహించాలని కోరుతున్నారు. స్వలాభం కోసం పార్టీకీ చేటు తెచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**నియోజకవర్గాలలో ఎప్పటి కప్పుడు సర్వేలు:**

ప్రధాన పార్టీల నుంచి పోటీ చేయాలనుకున్న నేతలు ఎప్పటికప్పుడు నియోజక వర్గాలలో సర్వేలు చేయించుకుంటున్నారు. జిల్లాలోని 7నియోజకవర్గాలలో ఏడాదిన్నర నుంచే సర్వేలు చేయించుకుంటున్న తరుణంలో సర్వేల ఆధారంగా వ్యూహాలు మార్చుకుంటున్నారు. ఇదిలావుండగా, కొన్ని నియోజకవర్గాలలో గెలుపు కోసం అభ్యర్ధులను మార్చాలన్న యోచనలో ప్రధాన పార్టీలు ఉన్నట్లు సమా చారం. వ్యూహప్రతివ్యూహాలలో భాగంగా అభ్యర్ధులను మర్పు చేస్తున్న తరుణంలో నియోజకవర్గం సీట్ల విషయంలో నేతలలో టెన్షన్ నెలకొంది.

## అనుమతి లేని లే అవుట్లను తొలగిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో ఎక్కడా అనధికార లే అవుట్ ఉండడానికి వీలులేదని, ప్రభుత్వ నిర్దేశిత చెక్ లిస్ట్ మేరకు దరఖాస్తు చేసే లే అవుట్స్‌కి వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజలు తాము వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసే ముందు సదరు వెంచర్ అనుమతులను పరిశీలించు కోవాలని, లేకుంటే రానున్న కాలంలో సమస్యలు వస్తాయని తెలిపారు. అనధికార లే అవుట్స్ ని తొలగించడానికి సచివాలయాల వారిగా పట్టణ ప్రణాళికాధికారులు యాక్షన్ ప్లాన్ సిద్దం చేశారన్నారు. అనధికార లే అవుట్స్ తొలగించడం, నిర్వాహకుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వెంచర్ల నిర్వాహకులు కూడా జిఎంసి నుండి అనుమతుల మంజూరు సులభతరం చేసినందున అనధికార లే అవుట్స్ ఏర్పాటు చేసి సమస్యలకు గురికావద్దని హితవు పలికారు. పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించిన వెంచర్ల యజమానులకు వెంటనే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపామన్నారు.కార్యక్రమంలో ఏసిపిలు అజయ్ కుమార్, మురళి, టిపిఎస్ లు సువర్ణ కుమార్, లక్ష్మణ స్వామి, రిజ్వాన, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను పరిష్కరిస్తాం

## జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్**

జిల్లాలో ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన అభ్యంతరాలను ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీస సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టం గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డాక్టరు తాతా సేవా కుమార్ (రాష్ట్ర స్పోక్స్ పర్సన్) బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరుతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఇన్ చార్జ్), భారతీయ జనతా పార్టీ తరుపున రాచుమల్లు భాస్కరరావు (జిల్లా జనరల్ సెక్రటరీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) తరుపున వై



కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగుదేశం పార్టీ తరుపున తెనాలి శ్రావణ కుమార్ (జిల్లా అధ్యక్షులు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్ల జాబితా ను అభ్యంతరాలు లేకుండా రూపొందించేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి వారం మంగళవారం నియోజకవర్గ స్థాయిలోను ఓటరు నమోదు అధికారి వద్ద, బుధవారం జిల్లా స్థాయిలోను రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. బూత్ లెవల్ అధికారులు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలో డూప్లికేట్స్, మరణించిన వారివి, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్ళిన వారి ఓట్ల పై ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకునేలా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. విధుల్లో అలసత్వంగా ఉండే బీఎల్వోలపై చర్యలకు ఎఈఆర్వోలు సిఫార్సు చేయాలన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ. రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, నగరపాలక సంస్థ అదనపుకమిషనర్ కె లక్ష్మీ శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ , ఏఈఆర్వోలు తహశీల్దారులు రవిబాబు, ఫణీంద్రకుమార్, సిద్ధార్ధ, శ్రీకాంత్, నాసరయ్య, ఇస్మాయిల్, నాంచరయ్య, కళ్యాణి, సిద్దార్ధ, నగేష్, మల్లేశ్వరి, నాగిరెడ్డి, రత్నం, గోపికృష్ణ, ఎంటీఎంసీ అదనపు కమిషనరు హేమమాలిని, డిప్యూటీ కమిషనరు బి శ్రీనివాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్, కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీషా పాల్గొన్నారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించ టానికి ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహకాలు అందించ టంతో పాటు, ఆటోనగర్ల అభివృద్ధికి, ఎంఎస్ఎంఈ సెజ్ ఏర్పాటుకు అధిక ప్రాధన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించి 9పరిశ్రమలకు శంకుస్థాపన, నాలుగు పరిశ్రమలకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలలో భాగంగా గుంటూరు ఆటోనగర్‌లో ఎంఎస్ఈ – సీడపీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు ఆటోనగర్ లో ఎంఎస్ఈ – సీడీపీ ప్రాజెక్టు ద్వారా రూ. 308.21 లక్షలతో నిర్మించిన 1.30 కీమీ సీసీరోడ్లు, క్రాస్ డ్రైన్లు, రూ. 236.96 లక్షలతో ఏర్పాటు చేసిన 220 వీధి దీపాలను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజరు వి గోపికృష్ణ, డీప్యూటీ జోనల్ మేనేజర్లు దీవెన్, దొరబాబు, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, పరిశ్రమల శాఖ ఏడీ రామకృష్ణ , కార్పొరేటర్ పఠాన్ రిహానా , ఆటోనగర్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ అండ్ మాన్యుఫాక్చర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆ రెండు నియోజకవర్గాల్లో రాజకీయం గరం గరం..

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో 2019 మాదిరి ఈసారి కూడా గుంటూరు జిల్లాలో తమ పార్టీ వైభవాన్ని కాపాడుకు నేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఎన్నో సమీకరణాలను పరిగణలోకి తీసుకొని అభ్యర్థులను ఎంపిక చేసేందుకు జగన్మోహన్ రెడ్డి భారీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది ఇప్పటికే గుంటూరు జిల్లాలో ఉన్న వైకాపా ఎమ్మెల్యేల పనితీరుపై పలు సర్వేలు చేయించి నివేదికలు తెప్పించుకున్నట్లు తెలిసింది.. గెలుపే ధ్యేయంగా సీఎం అడుగులు వేస్తున్నారు. ఇదిలా ఉండగా మాజీ హెూం మంత్రి మేకతోటి సుచరిత కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఆమె నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మారుతున్న సమీకరణాలకు అనుగుణంగా ఏపీలో సీఎం జగన్ వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళ్తున్నారు. జగన్ ను ఓడించటమే లక్ష్యంగా టీడీపీ, జనసేన వ్యూహాలు సిద్దం చేస్తున్నాయి. ఈ కీలక పోరులో ప్రతీ సీటు కీలకంగా మారుతోంది. ఇదే సమయంలో వైసీపీ ఆవిర్భావం నుంచి జగన్ అడుగుల్లోనే నడుస్తున్న మాజీ హెూం మంత్రి మేకతోటి సుచరిత ఈ ఎన్నికల్లా పోటీ పైన కొంత డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నుంచి సుచరిత ఒకసారి కాంగ్రెస్ తరఫున,రెండుసార్లు వైసీపీ తరఫున గెలుపొందారు. 2019 లో గెలిచిన తరువాత జగన్ కేబినెట్ లో కీలకమైన హెూం మంత్రిగా పని చేసారు. మంత్రివర్గ విస్తరణ సమయంలో సుచరిత పదవి కోల్పోయారు. ఆ సమయంలోనే సుచరిత అనుచరులు ఆందోళనకు దిగారు. కానీ, తరువాత జగన్ ను కలిసిన సుచరిత తనకు ఎటువంటి బాధ లేదని చెప్పుకొచ్చారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి పని చేస్తానని అప్పట్లో సీఎం జగన్ కి చెప్పారు. కొంతకాలం గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షురాలు గా పనిచేశారు. సుచరిత పోటీ ఎక్కడి నుంచి ఉంటుంది అనే విషయమై చర్చలు కొనసాగుతున్నాయి. పత్తిపాడు నియోజకవర్గ వైకాపా క్యాడర్లో కూడా జోరుగా చర్చ సాగుతోంది. ఇక, ఇప్పుడు తిరిగి ఎన్నికలకు సిద్దం అవుతున్న సమయంలో సుచరిత పోటీ పైన మరోసారి చర్చ మొదలైంది. ఈ ఎన్నికల్లో సుచరిత పోటీ చేయరని..రాజకీయాలకు దూరంగా ఉండొచ్చని ఓ దశలో ప్రచారం సాగింది. కానీ, పార్టీ నాయకత్వం సూచన మేరకు పోటీకి అంగీకరించారు. సొంత నియోజకవర్గం ప్రత్తిపాడు నుంచి ఇప్పుడు పోటీ వద్దని మరో నియోజకవర్గం వైపు ఆమె చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ మధ్య కాలంలోనే సుచరిత భర్తకు వైసీపీ ప్రభుత్వం మచిలీపట్నం పోర్ట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. దీంతో, సుచరిత ప్రత్తిపాడు నుంచి కాకుండా తాడికొండ నియోజకవర్గం నుంచి పోటీకి సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. 2019లో తాడికొండ నుంచి గెలిచిన ఉండవల్లి శ్రీదేవి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి అనకూలంగా ఓటు వేసి వైసీపీ నుంచి సస్పెండ్ అయ్యారు. ప్రస్తుతం టీడీపీకి దగ్గరయ్యారు. దీంతో, తాడికొండ నుంచి సుచరిత బరిలోకి దిగేందుకు సుముఖంగా ఉన్నట్లు వైసిపి క్యాడర్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఎవరి ఇన్ని రకాలుగా చర్చించినా సీఎం జగన్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని నియోజకవర్గాల్లో మళ్లీ గెలిచి తీరాల్సిందే అనే పట్టుదలతో కసరత్తు చేస్తున్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రత్తిపాడు నుంచి టీడీపీ అభ్యర్థిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిరామాంజనేయులు పేరును దాదాపు ఖరారు చేశారు . ఇదే సమయంలో ఈ నియోజకవర్గం నుంచి 2014లో గెలిచి మంత్రిగా పని చేసిన రావెల కిశోర్ బాబు ప్రస్తుతం వైసీపీ వైపు చూస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. సీనియర్ వైకాపా నేతలతో. రావెల కిషోర్ బాబు. టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. తాడికొండ సీటు పైన కత్తెర సురేశ్ తో పాటుగా మాజీ మంత్రి డొక్కా మణిక్య వర ప్రసాద్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాడికొండ నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి సస్పెండ్ కావడంతో కత్తెర సురేష్ కుమార్ నియోజకవర్గంలో ఇంచార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. డొక్కా మాణిక్య వరప. ప్రసాద్ గతంలో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ హయాంలో. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో, ఇప్పుడు సుచరిత ఆశిస్తున్నట్లుగా సీఎం జగన్ తాడికొండ సీటు ఇస్తారా లేక ప్రత్తిపాడు నుంచే పోటీ చేయాలని సూచిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. టీడీపీ, జనసేన పొత్తు ప్రభావం పెద్దగా ఉండదని.. కొంతమంది వైకాపా సీనియర్ నేతలు కొట్టి పారేస్తున్నారు. సీఎం జగన్ మాత్రం ఈ ఇరు పార్టీల పొత్తును మాత్రం తేలిగ్గా తీసుకోవడం లేదని తెలుస్తోంది.గుంటూరు జిల్లాలో వైసీపీ అభ్యర్దుల ఎంపికలో,.పోటీ అంశంలో ప్రతీ అంశం కీలకంగా మారుతోంది. దీంతో, సీఎం జగన్ నిర్ణయం ఏంటనేది ఆసక్తిగా మారుతోంది. పలురు వైకాపా ఎమ్మెల్యేలు మాత్రం ఈసారి కూడా తమకే టికెట్ దక్కుతుందని ఆసరా పల్లకిలో ఉన్నారు.

## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న చల్లగుండ్ల శ్రీనివాస్



గురజాల, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ముమ్మడివరం నియోజకవర్గంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం పలు విషయాలు ఇరువురు చర్చించారు.

# జేసీబీ లతో రోడ్డును ధ్వంసం చేయించారు: కంబాల

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: కార్తీక మాసంలో ప్రతి ఒక్క సామాజిక వర్గం వారు వనభోజనాలు ఏర్పాటు చేసుకొని, సుదూర ప్రాంతంలో ఉన్న వారు సైతం ఆ కార్యక్రమానికి వచ్చి ఎంతో ఆప్యాయతతో పలకరింపులు, ఆ వర్గ అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో వాటి గురించి చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. అదే కోవలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఒక సామాజిక వర్గం వారు వనభోజనాలు ఒక ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకుని అక్కడికి వెళ్ళడానికి రోడ్డు గుంతల మయంగా ఉంటే...తమ సొంత డబ్బులు ఖర్చుపెట్టి రోడ్డు ఏర్పాటు చేసుకున్నారు. ఇది సహించలేని ప్రజాప్రతినిధి ఈర్ష్యతో, అసూయతో, ద్వేషంతో ఆ రోడ్డును జెసిబి తో ధ్వంసం చేయించారు. ఈ ఘటనపై జిల్లా తెలుగుదేశం పార్టీ



అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వర రావు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...వైసిపి అధికారం చేపట్టగానే దాదాపు ఎనిమిది కోట్ల విలువైన ప్రజావేదికను కూల్చారు. రాజధాని అమరావతి అని 2019 ఎన్నికల ముందు నమ్మబలికి...అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధానిని సర్వనాశనం చేశారు. ఇదేమిటని ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు పెట్టారు. వైసిపి ప్రభుత్వం ఏ సామాజిక వర్గాన్ని వదిలిపెట్టకుండా అణగదొక్కింది. ఎస్సీల పై దౌర్జన్యాలు, మానభంగాలు, హత్యలు, బీసీ వర్గాల ను హత్యలు చేసి భయభ్రాంతులకు గురి చేశారు. కాపులను ఆర్థికంగా అణగదొక్కి, ఉద్యోగాలు రాకుండా, వ్యాపారాలు చేయనీయకుండా, కాపు కార్పోరేషన్ ని నిర్వీర్యం చేశారు. పెత్తందార్లకు కొమ్ముకాస్తూ, అణగారిన వర్గాల వారిని తొక్కిపెట్టారు. కాబట్టి ప్రతి సామాజిక వర్గం వారు ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మళ్లీ వైసీపీ కి ఓటు వేస్తే.. మన జీవితాలు సర్వ నాశనమవుతాయని, పిల్లల భవిష్యత్తు ఉద్యోగాలు లేక అంధకారంలోకి నెట్టబడతారని, అందుకే ఆలోచించి ఓటువేయండి..వైసీపీ కి బుద్ధి చెప్పండి...తస్మాత్ జాగ్రత్త... అంటూ పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.

# రైతును రాజుగా చూడాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష

### సంతగుడిపాడులో 30 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి ◆ ఎమ్మెల్యే డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట రూరల్ (మేజర్ న్యూస్) రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా కొరకు గ్రామంలో 90 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా??గోపిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 90 లక్ష రూపాయలతో 11 కె.వి నూతన లైన్ 4 %km, 50 km% మేరకు %L.T% లైన్, 300 నూతన విద్యుత్ స్తంభాలు 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులు కొరకు గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ చేస్తున్నట్లు తెలిపారు. అదే విదంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అం దించిన వివరాలు తెలిపే డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు, సంతగుడి పాడులో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందజేశామని తెలిపారు. రైతును రాజుగా చూడాలని లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య, వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోనే అమలవుతున్నాయని, అందుకే ప్రతి ఒక్కరూ జగన్ వెంట నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ అధికారులు డిఈ, ఏడీలు, ఏఈలు, వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల కన్వీనర్, మండల మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా యూత్ అధ్యక్షు లు, ఎంపీ టీసీలు, సర్పంచులు, గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్లు, సచివాలయ గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాకతీయ డిగ్రీ కాలేజీ నందు స్వీప్ కార్యక్రమం




పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెదకూరపాడు శ్రీ కాకతీయ డిగ్రీ కాలేజీ నందు బుధవారం స్వీట్ ప్రోగ్రాం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అధికారులు మురళి నాగజ్యోతిలు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిన్న ప్రతి ఒక్క యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ మురళి మరియు నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి డి నాగజ్యోతి పెదకూరపాడు మండల సహాయ ఓటర్ నమోదు అధికారి జియా ఉల్ హక్కు కార్యాలయ సిబ్బంది మరియు పెదకూరపాడు గ్రామంలోని అందరు బిఎల్వోలు మరియు కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ లలిత బాబు గారు విద్యార్థులు మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.

## పీఎం ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో సరోజినీ దేవి



మాచర్ల టౌన్, మెజర్ న్యూస్ : ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సరోజినీ దేవి కోరారు. వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వారం రోజులుగా పట్టణం మరియు పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించి కేంద్ర ప్రభుత్వ రాయితీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీవో సరోజినీదేవి మాట్లాడుతూ ఇప్పటివరకు గ్యాస్ మంజూరు కానీ ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళలు ఈ పథకానికి అర్హులవుతారు అన్నారు. అర్జీదారులు బ్యాంకు పాస్ బుక్, ఎస్సీ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు వార్షిక ఆదాయం సర్టిఫికెట్లను పొందుపరచాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సిడిపిఓ లీలావతి, ఫరీద్ గ్యాస్ ఏజెన్సీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## పంట పొలాల పరిశీలన



ఈపూరు, మేజర్న్యూస్: మండలంలోని కొండాయిపాలెం గ్రామంలోని పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు బుదవారం పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణం చల్లగా ఉండటంతో మిరప పంటకు ఎటువంటి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలో రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా సెనగలో వచ్చు తెగుళ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆయనతో పాటు ఏఎస్ఓ నాగ శ్రీను,వివిఏ ఆనంద్,రైతులు పాల్గొన్నారు.

## కరెంట్ తీగలు తగలడంతో ఇద్దరు చిన్నారులు మృతి



వినుకొండ, మేజర్న్యూస్: పట్టణంలోని రెడ్డి నగర్ ఆదిత్య స్కూల్ సమీపంలో నివసిస్తున్న సాధారణ మధ్య తరగతి కుటుంబంలో 8,6,4 సంవత్సరాల వయసు కలిగిన ముగ్గురు అక్క చెల్లెలు రిషిత, పావని, హర్ష ,స్కూల్ నుండి వచ్చి దాబా పై ఆడుకుంటుండగా కరెంట్ తీగలు తగలడంతో వారి శరీరాలు కాలిపోయాయి. చిన్నారులు మెరుగైన చికిత్స కొరకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను చిన్నారులకు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం చిన్నారుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు త్వరగా కోలుకొని ఇంటికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకుడు రాజేష్ , వినుకొండ నియోజకవర్గం అధికార ప్రతినిధి పారెళ్ల అభిమన్యు, శావల్యాపురం మండల అధ్యక్షులు అడపాల అనిల్ కుమార్ , టౌన్ అధ్యక్షుడు యూసఫ్ పఠాన్ , ఈపూరు మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్ , నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు పసుపులేటి బాబు , మండల నాయకుడు ఎల్ ఎస్ నాయుడు, చిరంజీవి, సైదా వలి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు వాగ్దేవి విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట (మేజర్ న్యూస్) మధ్యప్రదేశ్ లో జనవరి నెలలో జరగబోయే నేషనల్ మీట్ కి ఆంధ్రప్రదేశ్ తరపున స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు బుదవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు, తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరపున తమ కళాశాల విద్యార్థులు చిలక సింధూరా, షేక్ దిల్ అఫ్రోజ్, కుంచాల నందినీలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఓగురి నాగేశ్వరావు తెలిపారు, ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పీవీ అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.



# ప్రతి ఇంటికి నీటి కుళాయి అందించడమే ప్రభుత్వ లక్ష్యం : కత్తెర సురేష్ కుమార్



తుళ్లూరు మేజర్ న్యూస్ ప్రతి ఇంటికి నీటి కొళాయిని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తాడికొండ వైసీపీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు బుధవారం రాజధాని ప్రాంతమైన అమరావతి లోని తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో జల జీవన మిషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళు గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షాన ఉన్నారని రాష్ట్రంలో ప్రతిపక్షం నిందారోపణలు చేయటం తప్ప మరొకటి లేదని అన్నారు ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎండిఓ శివన్నారాయణ మండల వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ చుండు వెంకటరెడ్డి వైసీపీ సీనియర్ నేత శృంగారపాటి సందీప్ కొప్పుల శేషగిరి ఆలూరు శ్రీనివాసరావు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు వైసిపి సీనియర్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 25 తైవాన్ బ్యాటరీ పంపులు, 2 తోపుడు బండ్లు,1 రిక్షా బండి అందచేత



తాడేపల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్ శెట్టి పిచ్చయ్య సంయుక్త సహకారంతో బుధవారం ఇప్పటంలో రైతులకు 25 తైవాన్ బ్యాటరీ పంపులు, చిరు వ్యాపారులకు 2 తోపుడు బండ్లు, రిక్షా కార్మికునికి 1 రిక్షా బండి, అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వం రావాలన్నారు. అధికారంలో లేకపోయినప్పటికీ నారా లోకేష్ మంగళగిరి లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ జనసేన ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, మంగళగిరి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు,తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, తాడేపల్లి మండల జనసేన ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి శ్రీధర్, తాడేపల్లి మండల జనసేన యువజన విభాగం అధ్యక్షులు తిరుమల శెట్టినరసింహారావు, ఇప్పటం గ్రామ ,ఇప్పటం గ్రామ జనసేన అధ్యక్షులు సాధు కొండలరావు, టీడీపి నాయకులు కాట్రగడ్డ మధు సూదనరావు, జెముడుగాని రత్తయ్య,నర్సయ్య గౌడ్,పఠాన్ జానీ ఖాన్,గాజుల నగేష్,జెముడుగాని మహేంద్రబాబు, మల్లికార్జున రావు,కాటూరి నాగేశ్వరరావు,ఇప్పటం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టింది చంద్రబాబు నాయుడు పల్లకి మోయడానికే.. కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టింది చంద్రబాబు నాయుడు పల్లకి మోయడానికి అని వారు ఈ రాష్ట్రానికి చేయాల్సింది ఏమీ లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏమి కావాలో అది అమలు చేశారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ చెప్పారు మేడికొండూరు మండలం మంగళగిరి పాడులో బుధవారం జరిగిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రజలకు ఏది అవసరమో దానిని గుర్తించి నవరత్నాల ద్వారా వారికి అందించారని చెప్పారు ఎన్నికల సమీపిస్తున్న వేళ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ వస్తారని వారు అన్ని ఫ్రీగా ఇస్తామని ప్రజలను మోసం చేస్తారని వారి మాటలు నమ్మ వద్దని సూచించారు ఉచితంగా బస్సు విమాన ప్రయాణం చేయిస్తామని బంగారు బిస్కెట్లు ఇస్తామని ఇంకా కల్లబొల్లి మాటలు చెబుతారని వారి నమ్మవద్దని కోరారు మనసున్న మారాజు మంచి మనిషి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించి లబ్ధి చేకూర్చారని తెలియజేశారు మంగళగిరిపాడు లాంటి చిన్న గ్రామానికి 13 కోట్లకు పైగా నిధులు అందజేశారని తెలియజేశారు విద్యా వైద్య వ్యవసాయ విషయంలో రాజీ పడకుండా పథకాలు అందించారన్నారు లబ్ధి చేకూరని వారికి జగన్ అన్న సురక్ష ద్వారా తెలుసుకుని వారికి కూడా కావలసిన పథకాలు అందజేశారని చెప్పారు జగన్ అన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారని చెప్పారు మరల జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకు ంటే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కత్తెర సురేష్ కుమార్ చెప్పారు కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# వివిధ రంగాల ప్రముఖులకు జాతీయ పురస్కారాలు



గుంటూరు, మేజర్ న్యూస్ : విశ్వ కర్మ సేవ ట్రస్ట్. ఆధ్వర్యములో వివిధ రంగాలలో సేవ లందించిన ప్రముఖులకు హైదరాబాద్ త్యాగరాయ గాన సభ వేదిక లో జాతీయ పురస్కారాలు జరిగాయి. ఈ కార్యక్రమములో బాగంగా తెలంగాణ ఆయుష్ డిపార్ట్ మెంట్ రాష్ట్ర అధికారి వెంకటా చారి చేతుల మీదుగా జాతీయ చరక ఆయుర్వేద వైద్య విద్వాన్ అవార్డ్ గుంటూరు కి చెందిన డాక్టర్ బాల బ్రహ్మచారి కి అందించినట్లు విశ్వ కర్మ సేవ ట్రస్ట్ చైర్మన్ రామయ్య తెలియ చేశారు ఈ కార్యక్రమములో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముకులకు జాతీయ పురస్కారాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో. విశ్వకర్మ సేవ ట్రస్ట్. సండూరి సేవ ట్రస్ట్. చెరుకూరి ఫౌండేషన్ ప్రతినిదులు పాల్గొన్నారు.

# కొలకలూరులో బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రాష్ట్రం అన్ని విధాలుగా బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు, తెదేపా నాయకులు నల్లిబోయిన నాగేశ్వరరావు పేర్కొన్నారు.రూరల్ మండలం కొలకలూరు గ్రామం బీసీ కాలనీలోని 5వ బూత్ వద్ద బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి ఓటర్లకు మేనిఫెస్టో కార్డును అందజేశారు. ఈ సందర్భంగా నల్లిబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా బాగుండాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ పఠాన్ కరిముల్లా,మాజీ సైనికుడు నీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వెలగపూడిలో సీసీ రోడ్లకు శంకుస్థాపన



తుళ్లూరు మేజర్ న్యూస్ : తుళ్లూరు మండలం వెలగపూడి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వైసిపి సీనియర్ నాయకులు శంకుస్థాపన చేశారు బుధవారం వెలగపూడి దళితవాడలో 8 లక్షల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో సైడ్ డ్రైన్స్ మరియు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఎండిఓ శివన్నారాయణ వెల్లడించారు ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని ప్రతిపక్షం కళ్ళు మూసుకొని తమ ఇష్టారాజ్యంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు కొప్పుల శేషగిరి శృంగారపాటి సందీప్ చలివేంద్రం సురేష్ పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు సీనియర్ కార్యకర్తలు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# అక్కినేని ప్రతిభా పురస్కారానికి మల్లేశ్వరరావు ఎంపిక

## డిసెంబర్ 1న గుంటూరులో ప్రదానోత్సవం



తెనాలి, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన సహజకవి,లయన్,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అక్కినేని ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు.యువ కళావాహిని నిర్వహణలో అక్కినేని నాటక కళా పరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు సారథ్యంలో డిసెంబర్ 1న గుంటూరు అన్నమయ్య కళావేధికలో నిర్వహించే అక్కినేని శతజయంతి ఉత్సవాలలో అక్కినేని ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరుగనుంది. పురస్కారాలకు నిర్వహకులు ఎంపిక చేసిన వారిలో అయినాల మల్లేశ్వరరావుకు స్థానం లభించింది.ఈ సందర్భంగా అయినాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ అక్కినేని ప్రతిభ పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.

# నందివెలుగులో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్:నూతన విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం ద్వారా నందివెలుగు,కొలకలూరు,ఎరుకలపూడి తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగదని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.రూరల్ మండలం నందివెలుగు గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రారంభించిన విద్యుత్ ఉపకేంద్రం ద్వారా కొలకలూరు,నందివెలుగు,ఎరుకలపూడి గ్రామాలతో పాటు వ్యవసాయ రైతాంగానికి కూడా ఉపయోగపదుతుందని గతంలో ఆటోనగర్ నుంచి నందివెలుగు రూరల్ పీడర్ ను వినియోగించుకునేవారమని ఇక ఆ పరిస్థితి లేదన్నారు. ఇక విద్యుత్ అంతరాయం కలుగదని అన్నారు. ఉపకేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల పవన్ కుమార్,ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు,తెనాలి ఈఈ వి.వి చిరంజీవి, డిఈఈ బోరుగడ్డ అశోక్ కుమార్,ఏఈ చిలువూరు వసంతరావు,గుంటూరు కన్స్ట్రక్షన్ విభాగ ఈఈ ఎం. శ్రీనివాసరావు, ట్రాన్స్ఫార్మర్స్ ఈఈ సిహెచ్ వెంకటేశ్వర్లు, తదితర ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాధులలో పిచ్చి మొక్కలు తొలగించాలని కోరుతూ వినతి



తాడేపల్లి మేజర్ న్యూస్ : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని 5 వ వార్డ్ అంబేద్కర్ కాలనీలో (యానాదుల కాలనీలో ) క్రైస్తవ సమాధులలో పిచ్చి మొక్కలు మొలిచి విష సర్పాలు కీటకాలు చేరి క్రైస్తవులు సమాధి కార్యక్రమం చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం సిపిఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య,సీనియర్ నాయకులు మానికొండ డాంగే,తాడేపల్లి 5 వ సచివాలయం అడ్మిన్ కి సమాధులలో చేరిన పిచ్చి మొక్కలను తొలగించాలనికోరుతూ వినతిపత్రం అందచేశారు.

## ఎస్.బి.ఐ క్లరికల్ ప్రిలిమ్స్ కు ఉచిత శిక్షణ




గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక అమరావతి రోడ్డులోని బాలాజీ నగర్ (నగరాలు)లోని "శ్రీ షిరిడీ సాయి సేవా ట్రస్ట్" ఆధ్వర్యంలో క్లరికల్ ప్రిలిమ్స్ పరీక్షకు ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లరికల్ ఉద్యోగాలకు పరీక్షలు వ్రాసేవారికి డిసెంబర్ 2 నుంచి ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభమవుంతుందని పేర్కొన్నారు.ఈ శిబిరంలో ఇంగ్లీషు, అర్థమేటిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన అధ్యాపకులు శిక్షణ ఇస్తారని తెలిపారు.దరఖాస్తులకు సంస్థ శిక్షణా కేంద్రంలో సంప్రదించాలని వెల్లడించారు. మరింత సమాచారం కొరకు 97047 89299,86862 15922 నెంబర్లలో తెలుసుకోవచ్చన్నారు.శ్రీ షిరిడీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా చేస్తున్న వృద్ధుల సేవా కార్యక్రమాలతోపాటు, నిరుద్యోగులకు సైతం తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తున్నట్లు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సభ్యుల్లో ఒకరైన మూర్తీ ఫ్యాషన్స్ అధినేత గొల్లా నారాయణ మూర్తి తెలిపారు.

## పొన్నూరు వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం షాదిఖానాలో బుధవారం జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పొన్నూరు వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గ గౌరవ సలహాదారుగా షేక్.చాన్ బాషా( ఎన్డిపి సూర్య), అధ్యక్షుడు యం.డి.యం షరీఫ్,( హెచ్ యం టివి) ఉపాధ్యక్షుడు పి.రాంప్రసాద్, (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శి జి.ఎల్.వరప్రసాద్, (సుమన్ టివి), సంయుక్త కార్యదర్శులుగా షేక్.జహీర్ బాషా, (సివిఆర్), జి.సుధీర్, (రాజ్ న్యూస్), కోశాధికారి షేక్ సత్తార్, (10టివి), ఉప కోశాధికారి:- పివల్ శ్రీనివాస్, (ప్రైమ్ 9) లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా బి.వెంకటేశ్వరరావు, (విశాలాంధ్ర), యం.డి శిలార్ సాధిక్, (ప్రజాశక్తి), డి.రవికిరణ్, (మహాటివి), ఎ.కృపాదర్శన్,( ఆంధ్రప్రభ) లు ఎన్నికయ్యారు. సమావేశంలో యూనియన్ సంక్షేమ నిధికి నూతన అధ్యక్షుడు షరీఫ్ రూ. 2,000, ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ రూ.2,000, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ రూ.5,000 అందజేశారు. అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు అధికార యంత్రాంగం సహకరించాలని ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. నూతన పొన్నూరు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఏర్పాటు పై పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, పలు ప్రజాసంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

# నేత్రపర్వంగా ముగిసిన సాక్షి భావనారాయణ స్వామి అష్ట బంధన మహా కుంభాభిషేకము







పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణ స్వామి అష్ట బంధన మహా కుంభాభిషేకములు బుధవారంతో ముగిసాయి. అష్ట బంధన మహా కుంభాబిషేకములు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులు శ్రీమాన్ దీవి ఫణి కుమార్, శ్రీ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు పరాశరం రఘునాథ బాబు ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ స్వామివారి హెూమం కార్యక్రమాలను ఎమ్మెల్యే రోశయ్య, ఆయన సతీమణి లక్ష్మీ సరస్వతి పర్యవేక్షించారు, ఎమ్మెల్యే రోశయ్య ,శ్రీ సాక్షి భావనారాయణ స్వామి పాలకవర్గ సభ్యురాలు లక్ష్మీ సరస్వతి దంపతులు, పట్టణంలోని పుణ్య దంపతులు కుంభాభిషేక హెూమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణ స్వామి, ఉప ఆలయాల్లో ఎమ్మెల్యే రోశయ్య దంపతులు, దేవస్థానం పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు నేత్రపర్వంగా శ్రీ స్వామివారి అష్ట బంధన మహా కుం భాభిషేకములు తిలకించారు. భక్తులకు అన్నసంత ర్పణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రోశయ్య ప్రారంభిం చారు. వేలాది మంది భక్తులకు అన్న అన్న ప్రసాదా ల వితరణ చేశారు . ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గృహము నుండి శోభాయాత్రగా బయలుదేరి శ్రీ స్వామి వారి దీక్షా వస్త్రాలను సమర్పించారు. శ్రీ స్వామి వారి మహా కుంభాభిషేకములో పాల్గొని మూడు రోజులపాటు తిలకించిన భక్తులు, పట్టణ ప్రముఖులకు, పుణ్య దంపతులకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు కళావాహనము, దేను దర్శనము, కుంభ దర్శనము, బ్రహ్మ ఘోష, మహా పూర్ణా హుతి, నివేదన నీ ం ా జ న ం మంత్రపుష్పము నిర్వహించారు. సాయంత్రం శ్రీ స్వామివారి కళ్యాణ మహెూత్సవము, యజమాన ఆశీర్వచన, తీర్థప్రసాద గోష్టి వంటి పూజారితాలు నిర్వహించారు. ఎమ్మె ల్యే రోశయ్య ఆయన సతీమణి లక్ష్మీ సరస్వతి, భక్తులను శ్రీ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వ రరావు, శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నాగసూరి ప్రతాప్ కుమార్, వట్టిప్రోలు రంగారావు, శ్రీ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యులు, అసిస్టెంట్ కమిషనర్ ఆర్ రమణమ్మ, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి శ్రీనివాస్, లతోపాటు శ్రీ స్వర్ణపురి భావదేవ మహా కుంభాభిషేక నిర్వహణ కమిటీ సభ్యులు పీవీ ఎస్ ఎస్ వి ప్రసాద్, సిహెచ్ ఎల్ ఎన్ ప్రభాకర్, వేములూరి వెంకటేశ్వర గుప్తా, కారుమూరి శ్రీనివాస్, గోపాలం రామనారాయణ, తాడికొండ వెంకట శివ నాగేంద్రం, అంబటి పూర్ణ, ఆముదాలపల్లి రామకృష్ణ శేషతల్ప సాయి, కొల్లిపర శ్రీనివాసరావు, ఇనగంటి సుబ్బారావు, చుండూరు వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ పరీక్షలకు "అవోపా" ఉన్నత విద్యా ఫౌండేషన్ ఉచిత శిక్షణ

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: సివిల్ సర్వీసెస్, గ్రూపు 1%డ% 2 ఆఫీసర్స్ కావాలనుకునే ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫిషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఉన్నత విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ,వసతి, భోజన సదుపాయాలతో ఉచితంగా అందివ్వనున్నట్లు బుదవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొంది.ఏదైనా డిగ్రీ పూర్తి చేసుకున్న ఔత్సాహిక విద్యార్థులు "అవోపావిద్యా గుంటూరు.ఓ.ఆర్.జి వెబ్ సైట్ లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.మరింత సమాచారం కోసం 80196 70218,93941 53535 నెంబర్లలో పొందాలని సూచించారు.

**– గ్రూప్ 1 పరీక్ష ప్రిపరేషన్ పై ఉచిత అవగాహన సదస్సు..**

అవోపా ఉన్నత విద్యా ఫౌండేషన్ గుంటూరు వారి ద్వారా గ్రూప్ 1 పరీక్ష ప్రిపరేషన్ పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ అవగాహన సదస్సు రింగ్ రోడ్డులోని "మాజేటి రామ్ కళ్యాణ మండపం" (బి.ఎస్.ఎన్.ఎల్ దగ్గర) లో డిసెంబర్ 2న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇతర వివరాలు ఈ క్రింది 80196 70218, 93941 53535 నెంబ ర్లలో తెలుసుకోవాలని పేర్కొన్నారు.

# చరిత్ర క్షమించని రీతిలో వైసీపీ రాక్షస పాలన



**–అన్ని వర్గా లు వైసీపీ దాష్టీకాలతో నరకయాతన**
**–రాష్ట్ర ప్రజలకు ఆపద్భాంధవుడిలా పవన్ కల్యాణ్**
**–జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చరిత్ర క్షమించని రీతిలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, ఒక కీచకుడి చేతిలో రాష్ట్రం బందీ అయ్యిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద అమ్మలాంటి లాలన – పవన్ కల్యాణ్ పాలన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైకో పోవాలి – సంకీర్ణం రావాలి ప్రజా కంఠకుడు పోవాలి – ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఒక నియం తపాలనలో ప్రజాస్వామ్యం విలవిలలాడుతుందని ఆవేదన వ్యక్తం చేశా రు. ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఏ క్షణాన ప్రమాణస్వీకారం చేసాడో అప్పటినుంచి రాష్ట్రం రావణకష్టంగా మారిందన్నారు. వైసీపీ పాల నలో అన్నివర్గాల ప్రజలూ నరకయాతన పడుతు న్నారని దుయ్యబట్టారు. చివరికి వైసీపీకి వెన్నుద న్నుగా నిలిచిన దళితులను, ముస్లిం మైనారిటీలను సైతం జగన్ రెడ్డి నయవంచన చేశాడని మండి పడ్డారు. తన అసమర్ధ పాలనతో అన్ని వ్యవస్థలను కునారి ల్లింప చేసిన చేసిన ఘన చరిత్ర జగన్ రెడ్డిదేనని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని మధ్యాంధ్రప్రదేశ్ గా ,గంజాయాంధ్ర ప్రదేశ్ గా, మాదకద్రవ్యా0ధ్ర ప్రదేశ్ గా, అడబిడ్డలకు రక్షణ లేని రాష్ట్రంగా మార్చిన జగన్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపో తాడన్నారు. వైసీపీ దుర్మార్గ పాలనతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆపద్భాంధవుడిలా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఒక ఆశాదీపంలా కనిపిస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్ కు పదవులపై వ్యామోహం లేదని, డబ్బుపై ఆశ అసలే లేదన్నారు. ప్రజలు, దేశం తప్ప మరో వ్యాపకం లేని పవన్ కల్యాణ్ నాయకత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కష్టం వస్తే అమ్మలా అక్కున చేర్చుకుంటున్నాడని, నష్టం కలిగితే తండ్రిలా ఆదుకుంటున్నాడన్నారు. రాష్ట్ర ప్రజలు పవన్ కల్యాణ్ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో జనసేనకు భారీ మెజారిటీతో పట్టం కట్టనున్నారని ఆళ్ళ హరి అన్నారు. అనంతరం గోడప్రతులను డివిజన్ లోని పలు ప్రాంతాల్లో అతికించారు. కార్యక్రమంలో రెల్లి యువత సోమి ఉదయ్ కుమార్, బాషా, కోలా అంజి, సుబ్బారావు, అలా కాసులు, రేవంత్, తేజ, బాలకృష్ణ, చిన్న , చిరంజీవి, తాడికొండ శ్రీను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమే.!




తాడేపల్లి మేజర్ న్యూస్ : వైసీపీ అభివృద్ధి పేరుతో ఇప్పటం చెరువుని ఖాళీ చేశారని ఉండవల్లి కొండను బోడి గుండు చేశారని తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు విమర్శించారు. బుధవారం ఇప్పటంలో రైతులకు త్రైలాన్ బ్యాటరీ పంపులు తోపుడు పండ్లు అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ మంగళగిరిలో గిరి ప్రదర్శనల పేరుతో కొండలను మింగేస్తున్నారనిమండిపడ్డారు. పెదవడ్లపూడి రోడ్డు, కుంచనపల్లి కె ఎల్ యూ రోడ్డు అభివృద్ధి చేయకుండా ఇప్పటం రోడ్డు వేసామంటే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటంలో టిడిపికి ఎక్కువ మెజారిటీ వచ్చిందని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సభకు రైతులు పొలాలు ఇచ్చారని కక్షతో ఇప్పటంలో ప్రహరీ గోడలు కూల్చారని అన్నారు. ఎమ్మెల్యే వైసీపీ తాడేపల్లి మండల రూరల్ అధ్యక్షుడికి కాంట్రాక్టులు కట్టబెట్టారని విమర్శించారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో సిపిఎ స్ రద్దు చేస్తానని చెప్పారు. అధికారంలోకి వచ్చి నాలుగు న్నర ఏళ్ల అవుతున్న ఇప్పటివర కు సిపిఎస్ ని రద్దు చేయలేదని అన్నారు.సిపిఎస్ గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని అన్నారు. మీరు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. బహిరంగ చర్చికైనా సిద్ధమేనని అన్నారు.అనేక మోసపూరితమైన వాగ్దా నాలు చేసి వైసీపీ అధికారంలోకి వచ్చిందని విమ ర్శించారు. వైసిపి పేదల ఇళ్ళను కుల్చడమే పనిగా పెట్టుకుందని అన్నారు. ఆనాడు ఎమ్మెల్యే ఆర్కే లోకేష్ గెలిస్తే పేదల ఇల్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేసి ఎమ్మెల్యేగా గెలిచారని ఇప్పుడు వైసీపీ అనేక మంది పేదల ఇళ్లను కుల్చడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. 2014 నుండి 2019 వరకు టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. గతంలో పంచాయ తీగా ఉన్నప్పుడు నిధులు తీసుకుని వచ్చే అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎంటిఎంసి అయిన తర్వాత పారిశుధ్యం సరిగా లేదని వీధిలైట్లు పోతే వేలని దుస్థితిలో వైసిపి ఉందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే స్థితిలో వైసీపీ లేదని విమర్శించారు. నాలుగున్నర ఏళ్లలో వైసిపి చేసిం ది ఏమీ లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైసీపీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ జనసేన ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, మాట్లాడుతూ ఇప్పటంలో కక్షపూరి తంగా వదిలేసిన కాలవలను ఇప్పటి వరకు పూర్తి చేయలేదని అన్నారు. ఇప్పటంలో కులాల కుంపటి పెట్టింది చాలని విగ్రహాలు ఎందుకు పెడుతున్నారని చెప్పాలని ప్రశ్నించారు. దేవుడు విగ్రహాలు తొలగిస్తూ నాయకుల విగ్రహాలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆర్ కె గ్రామాల్లో ఒక వర్గానికి ఎమ్మెల్యే నా...అనే ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఇప్పటం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శంకర్ శెట్టి పిచ్చియ్య, మంగళగిరి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు,తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన,తాడేపల్లి మండల జనసేన యువజన విభాగం అధ్యక్షులు తిరుమల శెట్టినరసింహారావు, కాట్రగడ్డమధుసూదనరావు, పఠాన్ జానీ ఖాన్ పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాలు మారుతున్నా పాలకులు మారిన నాయీబ్రాహ్మణులపై నాయీ బ్రాహ్మణులపై దాడులు హత్యలు అత్యాచారయత్నాలు పరంపరంగా కొనసాగుతూనే ఉన్నాయని, భవన%శీ% వారిపాలెం నివాసి ఇంటూరి జగదీష్ ని (24) అత్యంత దుర్మార్గంగా హత్య చేసిన సంఘటన అత్యంత దుర్మార్గమని నాయీబ్రాహ్మణ పై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చందోలు రెడ్డిపాలెం భవనం వారిపాలెంలో నాయీబ్రాహ్మణ జేఏసీ సమావేశం బుధవారం నాడు ఏర్పాటు అయినది. హత్యకు గురైన ఇంటూరు జగదీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడమైనది. జగదీష్ హత్యకేసు విషయంలో ముద్దాయిలైన మోదుగుల రుద్ర శేఖర్ రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి నాగార్జున



రెడ్డి నాగిరెడ్డిలను విశిక్షణారహితంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని బాధ్యత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉపాధి కల్పించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం అయినది. రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు నాదెండ్ల బ్రహ్మయ్య మాట్లాడుతూ బీద వర్గాలకు దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రజానీకానికి రక్షణ కరువైందని ఇలాంటి దుర్మార్గమైన హత్యలు దాడులుజరగ కుండా చర్యలు తీసుకోకపోతే ప్రజల పక్షాన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటాప్రభుదాసు భీమ్ భీమ్సేన సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం ఆర్పిఐ పార్టీ రాష్ట్ర ఆర్గనైజర్ ముత్తయ్య దళిత మహాసభ సీనియర్ నేతక్రాంతి, నాయి బ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ కన్వీనర్స్ హరినాథ్ బాబు టి శ్రీను, ఎలమంచి లక్ష్మీనారాయణ ఇం టూరి శివప్రసాద్ రజక సం ఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురా లు వేంపాటి విజయలక్ష్మి నిజాంపట్నం నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు కొనికి శేషగిరి పిట్ల వాని పాలెం మండల నాయకులు సిహెచ్ రాము కొండూరు శివశంకర్ ఇంటూ రి శివయ్య సాంబశివరావు అనేక మంది నేతలు పాల్గొని ప్రసంగించిన వారిలో ఉన్నారు.

# అర్బన్ పోలీస్ స్టేషన్ లో తనిఖీ చేసిన డిఎస్పి జనార్ధన రావు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: వార్షిక తనిఖీలో భాగంగా తెనాలి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి.జనార్ధన రావు బుధవారం పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు . పోలీస్ స్టేషన్ సిబ్బందికి డ్రిల్ నిర్వహించి ,స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సూచనలు చేశారు. పెండింగులో కేసులు దర్యాప్తులో పురోగతి కోసం మార్గదర్శకాలు ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అర్బన్ సీఐ అల్తాఫ్ కాజా హుస్సేన్, ఎస్ఐ షేక్ హాసీం, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ, హెచ్.సి లకు పరీక్షలు

గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు రేంజ్ పరిధిలోని హెచ్.సి/ఏ.ఎస్.ఐ. లకు ప్రీ ప్రమోషన్ ట్రైనింగ్ కి పంపుటకు కావలసిన డిపార్ట్ మెంట్ అర్హత పరీక్షను గుంటూరు రేంజ్ ఐ.జి. పాలరాజు ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కవాతు మైదానంలో నిర్వహించారు. రేంజ్ పరిధిలో మొత్తం 37మందికి పదోన్నతి లభించింది. ఆయుధాలకు సంబంధించి పరీక్ష, మౌఖిక పరీక్ష, నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించడం, మొదలైన నైపుణ్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమాన్ని మంగళగిరి బెటాలియన్ కమాన్ డెంట్ సుబ్బారెడ్డి, ఒంగోలు పి.టి.సి ప్రిన్సిపాల్ దామోదర్ పర్యవేక్షించినారు.



# జిల్లా జైలు ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి

గుంటూరు,మేజర్ న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు క్యాలెండరు ఆక్టివిటీస్ లో భాగంగా బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు కార్యదర్శి టి. లీలావతి జిల్లా కారాగారం ను ,జిల్లా కారాగారంలో ఉన్న లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను సందర్శిచారు . ఉచిత న్యాయ సహాయం కోసం అర్హులైన ఖైదీలు అర్జీ పెట్టుకున్నట్లైతే వారికి ఉచిత న్యాయ సహాయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందజేస్తుందని వారికి తెలియ చేసారు. అటు తరువాత వంటశాలను పరిశీలించి ఖైదీలకు అందే ఆహారాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా జైలు సూపరింటెండెంట్ ఇతర అధికారులకు ఖైదీల బాగోగుల గురించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. లీలావతి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఐ .మధుబాబు, ఇతర జైలు అధికారులు, ఖైదీలు పాల్గొన్నారు.

# 1,2 వార్డులలో బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రాష్ట్రం అన్ని విధాలుగా బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణ చంద్,తెదేపా నాయకులు కన్నెగంటి మురళీకృష్ణ పేర్కొన్నారు.పట్టణ పరిధిలోని 1,2 వార్డులలో బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి ఓటర్లకు మేనిఫెస్టో కార్డును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పూర్ణచంద్,మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా బాగుండాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా 1వ వార్డు అధ్యక్షులు గౌతమ్, ఒంపుగల్లా సుమంత్, రమేష్, మహేష్, శ్రీహర్ష, నాగేశ్వరరావు, కాకుమాను సత్యం పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న వామన చరిత్ర ప్రవచనం



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీవేంక టేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై బుధవారం మల్లాది కైలాసనాథ్ శ్రీమద్ భాగవతం ప్రవచనాలు ప్రారంభమయ్యాయి. తొలుత ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయ బాబు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్లాది కైలాసనాథ్ ప్రవచిస్తూ భాగవతంలోని అద్భుతమైన, మధురమైన ఘట్టములలో వామన చరిత్ర ను వివరించాచారు. ఈ కథ ప్రధానంగా శరణా గతికి చెందిందని, బలి చక్రవర్తి గొప్ప భక్తుడని వచ్చినవాడు శివుడయినా, విష్ణువయినా మూడడుగుల మేర దానము ఇస్తానన్నాను, ఇవ్వవలసినదే అన్నటువంటి వాడు బలి చక్రవర్తి అని తెలిపారు.నేను, నాది ఈ రెండింటిని భగవంతుని పాదాలచెంత ఉంచిన టువంటివాడు బలిచక్రవర్తి అని, భగవంతుడు త్రివిక్రముడై బలిచక్రవర్తిని రక్షించిన గాథ ఈ వామన చరిత్ర ద్వారా మనకు తెలియజేస్తుందని మల్లాది కైలాసనాథ్ భక్తులకు సవిరంగా వివరించారు.

# సబ్ జైల్ పునర్నిర్మానాణానికి భూమిపూజ



తెనాలి,మేజర్ న్యూస్:పట్టణంలోని కొత్తపేటలో ఉన్న సబ్ జైల్ ను నాటి బ్రిటీష్ ప్రభుత్వం నిర్మించింది.శిథిలావస్థకు రావడంతో పునర్ణింర్మించే దిశగా బుధవారం ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ సెక్రటరీ,జైళ్ల శాఖ డీజి హరీష్ కుమార్ గుప్తా బుధవారం భూమిపూజ చేశారు.పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అప్పటిదాకా ఖైదీలను బాపట్ల,రేపల్లె,గుంటూరుకు తరలిస్తామన్నారు.ప్రస్తుతానికి 28 మంది ఖైదీలు ఉన్నారన్నారు.కార్యక్రమంలో ఆయన వెంట డిఐజి వరప్రసాద్,జిల్లా ఉపకారాగారముల అధికారి ఆర్.వీరేంద్ర ప్రసాద్,స్థానిక డివిస్పీ జనార్ధనరావు,పట్టణ సిఐలు,తెనాలి సబ్ జైల్ సూపరింటెండెంట్ ఏ.కృష్ణారావు ఉన్నారు.










# మారనున్న చిలకలూరిపేట రాజకీయం..!

**-ఎంపీగా మంత్రి రజిని పేరు పరిశీలిస్తున్న అధిష్టానం**
**-వైసిపిలో టికెట్ కోసం ఆశావాహుల ప్రయత్నాలు**
**-అటుకాపు, ఇటు కమ్మ మధ్యలో బీసీ**

చిలకలూరిపేట: మేజర్‌న్యూస్: చిలకలూరిపేట రాజకీయం మారనుంది. అధికార వైసిపిలో సీట్ల పంపకం విషయంలో సామాజిక సమీకరణాన్ని పరిగణలోకి తీసుకొని ఇదొక మార్పులు చెందే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 2019లో ఉన్న రాజకీయ పరిస్థితులు నేడు కనిపించడం లేదు. దీంతో రాజకీయం మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. విషయంలో కూడా అధిష్టానం యోచిస్తున్నట్టు సమాచారం అందుతోంది. ఇప్పటివరకు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి విడుదల రజిని 2024 ఎన్నికల్లో పార్లమెంటుకు పోటీ పోటీ చేపిస్తే ఎలా ఉంటుందన్న భావన అధిష్టానం మధ్యలో ఉన్నట్లుగా తెలుస్తోంది. దీంతో దీంతో చిలకలూరిపేట సీటును ఆశించే వారి సంఖ్య రోజుకి అధికమవుతుంది. ఇదిలా ఉండగా, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే...

అధికార పార్టీ వైఎస్సార్ సీపీలో ఎన్నికల జోష్ జోరందుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా వైసీపీ తరపున బీసీ అభ్యర్థిగా నిలబడి ఎమ్మెల్యేగా విజయం సాధించిన విడదల రజినీ ప్రస్తుతం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రిగా వ్యవహరిస్తున్నారు. పల్నాడు జిల్లా ఆవిర్భావం తర్వాత తొలిమహిళా మంత్రిగా చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజినికి మంత్రి వర్గంలో స్థానం లభించింది. 2018లో వైసీపీలో చేరారు. అదే రోజు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమితులయ్యారు. ఈ క్రమంలో విడదల రజినికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టికెట్ ఇవ్వడం లేదని, ఆమెను ఎంపీ గా పంపాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుందన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో టికెట్ కోసం ఎవరి ప్రయత్నం చేసుకుంటున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా పలువురు ఆశావాహులు టికెట్ ని ఆశిస్తున్నారు. ఎన్నికల దగ్గర పడుతున్న కొలది రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. కొంతమంది చాప కింద నీరులా తమ అదృష్టాన్ని పరిశీలించుకోవటానికి సిద్దంకాగా, మరికొందరు తమ రాజకీయ బిగ్ బాస్‌ల ద్వారా ముందుకు సాగుతున్నారు. మంత్రి విడదల రజిని మరిది విడదల గోపీనాథ్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఒకవేళ రజినినీ పార్లమెంటుకు పంపించ దలుచుకుంటే, చిలకలూరిపేట టిక్కెట్ ను ఆమె మరిది విడదల గోపీనాథ్‌కు ఇవ్వాలన్న డిమాండ్ కూడా రావచ్చు. గత ఎన్నికల్లో ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించిన గోపీ, రజిని గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ప్రత్యర్థి పార్టీ ఎత్తుగడలను చిత్తూ చేస్తూ, సామాజికంగా ఓటర్ల సంఖ్య, వారి అవసరాలు గుర్తించి వాటిని నెరవేర్చే విధంగా ప్రయత్నించాడు. విడదల గోపీకి విడదల రజిని మద్దతు కూడా ఉంటుందని, టికెట్ విడదల గోపీకే దక్కే అవకాశం ఉంటుందని గోపీ వర్గీయులు చెబుతున్నారు. మరోవైపు అదే కాపు సామాజిక వర్గానికే చెందిన మల్లెల రాజేష్‌నాయుడు కూడా బరీలో ఉన్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త గా ఉన్న రాజేష్‌నాయుడుకు కాపు సామాజిక వర్గంలో మంచి పట్టుంది. నియోజకవర్గంలోని కాపు సామాజిక వర్గానికి ఆయన తండ్రి మల్లెల సత్య నారాయణ, తాత మల్లెల బుచ్చయ్య కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం ప్లస్ పాయింట్‌గా చెప్పవచ్చు. ఎంఆర్ ఫౌండేషన్ పేరుతో తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వస్తున్నారు. మరోవైపు గత కొంత కాలంగా జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ పేరుతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న షేక్ జాన్ సైదా కూడా తాను బరిలో ఉన్నట్లు అతని అనుచరులు చెబుతున్నారు. దూదేకుల సామాజిక వర్గానికి చెందిన జాన్‌సైదా కు చిలకలూరిపేటలో పుట్టి పెరిగి , పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఆయనకు చిలకలూరిపేట ప్రజలతో సత్‌సంబంధాలు ఉండటం కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.

పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక చేయూత, వృద్ధులు రోగులకు వైద్య ఖర్చులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేతిలో ఎముక లేకుండా దానా ధర్మాలు చేస్తూ ఇప్పటికే నియోజకవర్గం అంతటా సుడిగాలి పర్యటన చేసి ప్రజల నాలుకలో నిలిచిపోయాడు. ఇతను గతం నుంచి వైఎస్సార్ సీపీలో కొనసాగుతుండటం, రాష్ట్ర పార్టీ నాయకత్వం దృష్టిలో కూడా ఇతని పేరు ఉన్నట్లు చెబుతున్నారు. బీసీ సామాజిక వర్గం తరుపున ఇతను టికెట్ ఆశిస్తున్నారు. కమ్మసామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్సీ మర్రిరాజశేఖర్ కాకపోతే, అతని సతీమణి లలిత పేర్లు కూడా ప్రస్తావనకు వస్తున్నాయి. గతంలో పలుమార్లు ఎన్నికల్లో పోటీ చేయడం, రాజకీయంగా బలమైన కుటుంబం కావడం , మరోవైపు సీఎం జగన్‌తో సైతం సన్నిహిత సంబంధాలు కూడా మర్రి రాజశేఖర్‌కు కలిసివచ్చే అంశాలుగా చెప్పవచ్చు. మరోవైపు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సతీమణి పేరు కూడా కమ్మ సామాజిక కోటాలో సీటు ఆశించవచ్చని చెబుతున్నారు. అలాగే ఎంపీ అయోధ్యరామిరెడ్డి కుటుంబ సభ్యుల పేర్లు వినిపిస్తున్నప్పటికి రెడ్డి సామాజిక వర్గానికి పేటలో పట్టు





లేకపోవటం వలన వారికి సీటు లభించక పోవొచ్చు అనే చర్చ జోరుగా జరుగుతుంది. మొత్తం మీద చిలకలూరిపేట రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. ఎవరి పేరు తెరమీదకు వస్తోందో.. టికెట్ ఎవరిని వరిస్తుందో అంచనా వేయడం కష్టంగా మారింది. ఎవరికి వారు తమతమ ప్రయత్నాల్లో బీజీగా మారారు. ఏదిఏమైనా అటు కాపు ఇటు కమ్మ మధ్య బీసీ ప్రయత్నాలలో సీటు ఎవరిని వరిస్తుందో మరి కొన్ని నెలలు వేచి చూడవలసిందే.

# 2024 ఎన్నికల్లో పోటీకి సిద్ధం

**వచ్చే ఎన్నికల్లో అన్నయ్య శ్రీనివాసరావు నిలబడబోతున్నారు**

**సమస్యలకు కేరాఫ్‌గా సుందరయ్య కాలనీ కాలనీలో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు రూ.లక్ష అందజేత**

**గెలిస్తే విద్య, వైద్యం, ఉపాధితో పాటు రోడ్లు వేయిస్తాం**

**మీ కోసం - మీ చింతలపూడి కార్యక్రమంలో డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్**



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరిష్కార దిశగా చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, కొనసాగుతుందని పల్నాడు హాస్పిటల్స్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు చేపట్టిన మీ కోసం - మీ చింతలపూడి కార్యక్రమం రోజురోజుకు ప్రజాధారణ పొందుతుంది. ఆహ్లాదం, ఆనందమే ధ్యేయంగా ముందుకు సాగుతుంది. ఒకపక్క ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మరోపక్క చేతనైనా సహాయ సహకారాలు అందజేస్తున్నారు చింతలపూడి బ్రదర్స్. సుందరయ్య కాలనీలోని సమస్యలను వింటూ ఒక్కసారిగా అధికార పార్టీని ఏకి పారేసిన శ్రీనివాసరావు సోదరుడు డాక్టర్ అశోక్ కుమార్ అభివృద్ధి చేశామని చెప్పే పాలకులు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపలేక పోతున్నారని ఆవేదన చెందాడు. ఒక్కసారి అన్నయ్య శ్రీనివాసరావుకి అవకాశం ఇవ్వండని కోరుతూ గెలిచిన అనంతరం ఏమి చేస్తారో తెలిపే వంద రూపాయల స్టాంప్ పేపర్ మీద అగ్రిమెంట్ ని స్థానికులకు అందజేసారు డాక్టర్ అశోక్ కుమార్.

సమస్యలకు కేరాఫ్ సుందరయ్య కాలనీ నిలుస్తుందని దుయ్యబట్టారు. పిడుగురాళ్ల శివారులోని సుందరయ్య కాలనీలో బుధవారం చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మీ కోసం - మీ చింతలపూడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ కాలనీ అంతా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, మరుగుదొడ్లు లేవని, కరెంట్ సౌకర్యం లేదని, ఇళ్ల పట్టాలు కూడా ఇవ్వలేదని, అంగన్వాడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, నీటి సౌకర్యం లేదని, పైపు లైను



లేదని, తదితర సమస్యలను కాలనీ వాసులు చెప్పుకొచ్చారు.

డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అన్నయ్య చింతలపూడి శ్రీనివాసరావు పోటీకి సిద్ధంగా వున్నారని చెప్పాడు. గెలిచిన అనంతరం సుందరయ్య కాలనీలోని ప్రతీ వీధికి రోడ్లు, లైట్లు, సైడు కాల్వలు, 10 వ తరగతి వరకు కార్పొరేట్ స్కూల్స్ లో ఉచిత విద్య కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉచిత వైద్యం మహిళలకు కాలనీలో కుటీర పరిశ్రమను ఏర్పాటుచేసి ఉపాధి అవకాశం, కాలనీ వాసులకు 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యంను కల్పిస్తామని చెబుతూ హామీల అమలులో భాగంగా రూ.100రూపాయలస్టాంప్ పేపర్ ను స్థానికులకు అందించారు డాక్టర్ అశోక్ కుమార్. అలాగే మహిళలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకునేందుకు రూ.లక్ష రూపాయలును ఇస్తున్నట్లు వెల్లడించారు.అనంతరం నిత్యావసర సరుకులను సుందరయ్య కాలనీ ప్రజలకు ట్రస్టు ద్వారా ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రామారావు,చింతలపూడి అభిమానులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం



పెదకూరపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ షరీఫ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారానే రాష్ట్రంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని లగడపాడు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని భవిష్యత్తులో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి అని మన మందరం కలిసి జగనన్న గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు మీద ఉందన్నారు. గత ప్రభుత్వాలలో ఇలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు తెలుసుకుని రాబోయే ఎన్నికల్లో మరొకసారి జగనన్న ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ రమేష్ వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో విడదల గోపీనాథ్ ఆధ్వర్యంలో వై నీడ్ జగన్ ఏపీ



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిలకలూరిపేట ఎమ్మెల్యే,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి" కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం పురుషోత్తపట్నంలో ఆ వార్డు కౌన్సెలర్ విడదల గోపీనాథ్ ఆధ్వర్యంలో వైయస్సార్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పురుషోత్తమ పట్నం సచివాలయం పరిధిలో చేసిన అభివృద్ధి పనులు గురించి తోట బ్రహ్మ స్వాములు వివరించారు. రాష్ట్ర మైనార్టీ నాయకులు ధరియవలి మంత్రి రజిని కరోనా సమయంలో చేసిన సేవల గురించి వివరించారు. అలాగే నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ పార్టీ బలంగా ఉందంటే దానికి కారణం విడదల గోపీనాథ్ అని తెలియజేశారు. నియోజకవర్గం గెలుపుకి ప్రధాన కారణం గోపీనాథ్ అని తెలియజేశారు. ఇందులో భాగంగా పార్టీ నాయకులు వై నీడ్ జగన్ ఏపీ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విడదల గోపీనాథ్‌తో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రఫాని. పట్టణ అధ్యక్షులు తలహ, విడదల కమలేంద్ర, బైరా వెంకటకృష్ణ. మల్లెల రాము .కొమర వెల్లిపాడు మాజీ చైర్మన్ కోట బ్రహ్మ స్వాములు. కొమరవెల్లిపాడు సొసైటీ చైర్మన్ ఆంజనేయులు. రాష్ట్ర నాయకులు కొట్టే నాయక్, దర్యావలి. బండ్ల శ్రీనివాస్ విడదల రవిశాస్త్రి. సుజాత సొంటి శ్రీను. కోనప రెడ్డి బలరాం. విడదల శేషగిరి. గోవిందవిష్ణు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు, వాలంటీర్స్. పట్టణ,మండల అధ్యక్షులు, ప్రజా ప్రతి నిధులు, జేసిఎస్ కన్వీనర్‌లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డ్‌లో ఏపీ నీడ్స్ జగన్



దాచేపల్లి, మేజర్‌న్యూస్: దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో నాలుగో వార్డు లోనీ ఎస్సీ కాలనీలో వైఏపీనీడ్స్‌జగన్ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో కన్వినర్లు బండ్ల అఖిల్ బండ్ల యకోబు, బండ్ల జీవరత్నం బండ్ల సురేష్ బండ్ల సాగర్ జంగాల సుధాకర్ వాలింటర్ రాజేష్ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వ్యూహాత్మక రాజకీయం చేస్తున్న పిన్నెల్లి బ్రదర్స్





మాచర్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వ్యూహాత్మక రాజకీయాలు ఎత్తుగడలు మొదలయ్యాయి. ఎన్నికల ఐదు మాసాలు ఉండగానే పిన్నెల్లి బ్రదర్స్ అప్రమత్తమవుతున్నారు. ఇక్కడ ఏచిన్న సమస్య వచ్చినా అక్కడ వాలిపోతున్నారు. ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇకనుంచి ఒక ఎత్తు అన్న విధంగా వ్యూహాత్మక రాజకీయాలకు తెర తీశారు. ప్రతిపక్ష టీడీపీకి ఎక్కడ అవకాశం ఇవ్వకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గడప కార్యక్రమంలో అన్ని గ్రామాలను చుట్టేసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రతి ఒక్కరిని దగ్గరకు తీసుకున్నారు. వెల్దుర్తి దుర్గి కారంపూడి రెంటచింతల మండలాలలో సామాజిక సమీకరణాల వారీగా పదవులు కట్టబెట్టిన ఎమ్మెల్యే బీసీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎన్నడు లేని విధంగా పదవులు పంపకం చేసిన విధానం చాలా బాగుందని పలువురు ప్రస్తుతించారు. ఇదిలా ఉండగా, మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా తమ వ్యూహాలకు పదును పెట్టి తెలుగుదేశం పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న చలమారెడ్డిని తమ వైపు తిప్పుకోవడంలో సక్సెస్ అయ్యారు. కంకలకుంట గ్రామానికి చెందిన చలమారెడ్డి వైసీపీలో చేరడంతో వైసీపీకి మరింత బలాన్ని ఇచ్చినట్టుగా మారింది. టిడిపికి ఒక పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అన్ని హంగులున్న చలమారెడ్డి మాచర్ల పట్టణంలో కూడా తన ప్రతిభను చాటే అవకాశం ఉంది. దీంతో టిడిపికి మైనస్‌గా భావిస్తున్నారు. అయితే చలమారెడ్డి వెళ్లిపోయినంత మాత్రాన తెలుగుదేశం పార్టీకి జరిగి వచ్చిన నష్టమేమీ లేదని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. రానున్నది టిడిపి, జనాసేన ప్రభుత్వమేనని టిడిపి నాయకులు తేల్చి చెప్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి జరుగుతున్న నష్టాన్ని పునసమీక్షించుకున్న టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అందుకు అనుకూలంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులతో సమీక్షలు నిర్వహించడమే కాకుండా నష్ట నివారణ చర్యలు కూడా చేపడుతున్నారు. ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ప్రజలందరూ తమ వెంటే ఉన్నారని జూలకంటి బ్రహ్మారెడ్డి చెప్పుకొస్తున్నారు. ఏమైనా మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా మాచర్ల నియోజకవర్గంలో కూడా రాజకీయాలు మారుతున్నాయి. వేగంగా మారుతున్న రాజకీయాలకు నాయకుల వ్యూహాత్మక చర్యలు దోహదపడుతున్నాయి.

## ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల నందు బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యత విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో చీఫ్ ఎలక్ట్రో ఆఫీసర్ జోసెఫ్, మాచర్ల మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రో ఆఫీసర్ జోసఫ్, కమిషనర్ రమణబాబు ఓటు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఆన్‌లైన్ యాప్ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఓటు నమోదు ప్రక్రియను వివరించారు. తోటి వారికి కూడా ఓటుపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువులో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్: అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియని అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం ముందు ఉంటుందని ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో నూతన రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారు 3471కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి మరి కొంత నిధులు తీసుకొస్తామన్నారు. 70ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలో జరిగిందన్నారు. దీనికి స్థానిక నేతలు కూడా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అల్లు పిచ్చి రెడ్డి వైసీపీనాయకులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో వేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద కళ్యాణమండపం శంకుస్థాపన చేశారు.

## ములకలూరులో వికసిత్ భారత్‌సంకల్ప్‌యాత్ర

నూజెండ్ల మేజర్‌న్యూస్:మండలంలోని ములకలూరు గ్రామం నందు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ఆర్.శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి, సర్పంచి కోటేశ్వరమ్మ బాబు ఆధ్వర్యంలో గ్రామస్తుల చేత మొట్ట మొదటగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అనంతరం కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి విశ్వకర్మ తదితర పథకాలను వివరించడం జరిగినది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను గ్రామస్తులందరూ వినియోగించుకోవాలని అన్నారు. తర్వాత ఆయుష్ మేళ నిర్వహించి సుమారుగా 63 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు తరుణవ్యాధులకు ఆయుష్ మందులను పంపిణీ చేసి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమంతరావు వెంకట్రావు స్వామి కోటేశ్వరమ్మ ఆయుష్ సిబ్బంది గంగమ్మ పాల్గొన్నారు.

## దళితుల్ని మోసగించిన జగన్

**దళిత నేత మామిడి రవి**



రెంటచింతల మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దళితులను అడుగడుగునా మోసగిస్తోందని తెదేపా మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవి ఆరోపించారు.బుధవారం గుంటూరులో టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన దళిత శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దళిత విద్యార్థుల విదేశీ విద్య కోసం తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు శ్రీకారం చుడితే, దానిని వైకాపా ప్రభుత్వం జగనన్న విదేశీ విద్య పేరిట పేరు మార్చారని, అమల్లోనూ తీవ్ర అన్యాయం చేశారని వివరించారు. అంతేకాకుండా దళితుల అభ్యున్నతికి 28 పథకాలు నాడు తెదేపా ప్రభుత్వం ప్రవేశపెడితే, నేడు ఆ పథకాలు ఎత్తేసి దళిత ద్రోహిగా జగన్ నిలిచారని ఆరోపించారు. దళితులపై దాడులు,దౌర్జన్యాలే కాకుండా ఏకంగా హత్యలు జరుగుతున్న ఘటనలు వైకాపా నాయకుల ఘనతగా ఉందన్నారు.దళితులకు జరిగిన అన్యాయాన్ని అందరూ గుర్తించి రాబోవు ఎన్నికల్లో తెదేపా అధికారం చేపట్టేలా మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దళిత శంఖారావం కార్యక్రమంలో ఎమ్మెస్ రాజు, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల ప్రతినిధులు,మండల దళిత నాయకులు బక్కా ఏసు,మాచర్ల బాబు,పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రకాష్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరణ



మాచవరం మేజర్‌న్యూస్: మాచవరం మండలం మోర్జంపాడు-2 గ్రామ సచివాలయంలో బుధవారం మా నమ్మకం నువ్వే జగనన్న సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరించారు.